విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల ఆదివారం 17 నవంబర్ 2024 పేజీలు :6 వెల : 5.00


## నవంబర్ 19న వరంగల్ కు సీఎం రేవంత్ రెడ్డి

# ప్రజాపాలన విజయోత్సవ సభ!



**మన వార్త** ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కాళోజీ కళాక్షేత్రం ప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. వరంగల్ వేదికగా ఇందిరా మహిళా శక్తి భవనాలకు సీఎం శంకుస్థాపన...రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి కావస్తున్న నేపథ్యంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా అనేక జిల్లాలలో పర్యటించనున్న సీఎం రేవంత్ రెడ్డి నవంబర్ 19న వరంగల్ లో మహిళా స్వయం సహాయక బృందాలు, జిల్లా సమైఖ్య సభ్యులు, గ్రామ సమైఖ్య సభ్యులకు వివిధ శాఖల వారీగా ఆస్తులను పంపిణీ చేయనున్నారు. 19న వరంగల్ వేదికగా 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు సీఎం శంకుస్థాపన చేస్తారు.సీఎం పర్యటనకు ఏర్పాట్లు...కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కోసం భూములు ఇచ్చిన రైతులకు ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో ఇళ్ళ కోసం 5 లక్షల రూపాయలను అందిస్తారు. సీఎం పర్యటన నేపథ్యంలో వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు రూట్ మ్యాప్, వేదిక ఏర్పాట్లు, పార్కింగ్ తదితర లాజిస్టిక్ అంశాలపై ఎప్పటికప్పుడు అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షిస్తున్నారు.

## గ్రూప్ -3 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించడానికి

# ఏర్పాట్లు పూర్తి




**-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

**పెద్ద శంకరంపేట, నవంబర్ 16(మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం స్థానిక మెదక్ డిగ్రీ కళాశాల లో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్స్, అబ్జర్వర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, రూట్ ఆఫీసర్స్ కు గ్రూప్ -3 శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్ -3 పరీక్షలను సమన్వయంతో, సజావుగా నిర్వహించాలని , ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా సమన్వయంతో ఈ నెల 17,18 తేదీలలో నిర్వహించే గ్రూప్ -3 పరీక్షలను సజావుగా నిర్వహించాలని తెలిపారు.19 పరీక్షా కేంద్రాలకు గాను 16 లొకేషన్స్ ఏర్పాటు చేసినట్లు మెదక్ సబ్ డివిజన్- 12 పరీక్షా కేంద్రాలు నిర్వహించగా, తూప్రాన్ సబ్ డివిజన్లో -07 సెంటర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధన ప్రకారం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని, విమర్శలకు తావివ్వకుండా అభ్యర్థులను పరీక్ష హాలులోకి తనిఖీ చేసి పంపించాలని తెలిపారు.అభ్యర్థుల అటెండెన్స్ ఆరోపణలకు తావివ్వకుండా చూడాలని తెలిపారు.అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్, ఆన్లైన్ అటెండెన్స్ లో వ్యత్యాసం రాకుండా నిర్వహించాలని అన్నారు. అభ్యర్థుల వెంట సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ గాడ్జస్ లను పరీక్ష కేంద్రాలకు తీసుకరాకూడదని తెలిపారు. ప్రతీ సెంటర్ ముందు సెంటర్ పేరు, సెంటర్ కోడ్, లు తెలిపేవిధంగా ఫ్లెక్సీ లను ఏర్పాటుచేయాలని తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, మెడికల్ కిట్ తో పాటు వైద్య సిబ్బంది ఏర్పాటు చేయాలని, పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా ఏర్పాటు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్ ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2 గంటలకు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నాగరాజ్ గౌడ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఫేక్‌కాల్స్‌తో ఆగం చేస్తున్నరు

## సైబర్ నేరగాళ్ల కొత్త మోసం




**మన వార్త** సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. పోలీసుల పేరిట ఫోన్ చేస్తూ ఆగం పట్టిస్తున్నారు. 'మీ కొడుకు డ్రగ్స్ కేసులో ఇరుక్కున్నాడు.. జైలుకు పోవాల్సిందే.. ఇక బయటకు వచ్చే అవకాశం ఉండదు.. మీకు చివరి చూపులు కూడా దక్కవు' అంటూ గల్ఫ్ కార్మికుల పేరెంట్స్‌కు వాట్సప్ కాల్స్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.అవి కూడా పోలీసుల డీపీలతో ఫోన్స్ రావడంతో పేరెంట్స్, కుటుంబసభ్యులు భయపడుతున్నారు. జగిత్యాల జిల్లాలో గల్ఫ్ కార్మికులు ఎక్కువగా ఉండడంతో ఈ మోసాలు పెరుగుతున్నాయి. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిన కొందరు అడిగినంత ఇచ్చి, బయట పడదామని చూస్తుండగా, మరికొందరు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఎన్ఆర్ఐల ఫ్యామిలీ మెంబర్సే టార్గెట్...జిల్లా కు చెందిన పలువురు వేల సంఖ్యలో ఉపాధి, ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్తుంటారు. దీనిని ఆసరాగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు పోలీసుల పేరుతో వాట్సప్ కాల్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తుండటం కలవరానికి గురిచేస్తోంది. ఇటీవల జిల్లాకేంద్రానికి చెందిన దారం లచ్చిరెడ్డి కుమారుడు సింగపూర్‌లో, బద్దం రవీందర్ కొడుకు కెనడాలో, మిర్యాల ఆనంద్ కొడుకు అమెరికాలో ఉండగా.. వీరికి 'మీ కొడుకు డ్రగ్స్ దందా చేస్తున్నాడని, మర్డర్ కేసుల్లో ఇర్కున్నాడు' అంటూ పోలీస్ ఉన్నతాధికారి డీపీతో ఫేక్ వాట్సప్ కాల్స్ వచ్చాయి.రూ. 50 వేలు ఇస్తే కేసుల నుంచి తప్పిస్తామని లేదంటే జైలు పాలవుతారని భయపెట్టారు. ఆందోళనకు గురైన పేరెంట్స్ వారి పిల్లలకు ఫోన్ చేసి ఎలాంటి ఆపద లేదని ఊపిరి పీల్చుకున్నారు. కాగా మరికొందరు షిఫ్టుల వారీగా డ్యూటీలు చేస్తుంటారు. అలాంటి వారు స్పందించకపోవడంతో ఇక్కడి పేరెంట్స్ ఆందోళన చెంది డబ్బులు ఇచ్చిన వారూ ఉన్నారు.డిజిటల్ కాదు.. అరెస్ట్ అయ్యారని బెదిరింపులు...ఇప్పటి వరకు డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు వంచించి రూ.కోట్ల లో డబ్బులు వసూలు చేయగా, తాజాగా నయా ట్రెండ్ మొదలైంది. పోలీసులు, రిజర్వు బ్యాంకు.. ఇతర సంస్థలు సైబర్ మోసాల పై అవగాహన సదస్సులు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేస్తుంటే, సైబర్ నేరగాళ్లు కొత్త రూట్ లో బోల్తా కొట్టిస్తున్నారు. ఏకంగా మీ కొడుకు అరెస్ట్ అయ్యాడు.. బయటకు రావాలంటే ఫలానా ఖాతాలో ఇంత డబ్బు పంపాలంటూ బెదిరింపులకు దిగుతుండడంతో ప్రవాసుల పేరెంట్స్ ఆందోళన చెందుతున్నారు.ఇప్పటివరకు పోలీసుల యూనిఫాం వేసుకుని వీడియో కాల్ చేసి బెదిరిస్తున్న తీరుపై ఓ వైపు ప్రజలను పోలీసులు అప్రమత్తం చేస్తుండగా, సైబర్ నేరగాళ్లు రూట్ మార్చి ఏకంగా అరెస్ట్ అయ్యారని బెదిరింపులకు గురిచేస్తున్నారు. ఇలా రూ. 50వేల నుంచి రూ.లక్షల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారు.

## ఫుల్లుగా తాగి ట్రాన్స్‌ఫార్మర్ పక్కన నిద్ర

# మత్తు దిగేలోగా ఆస్పత్రిలో



**మన వార్త** పీకల దాకా మద్యం తాగిన ఓ వ్యక్తి తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. మద్యం మత్తులో ట్రాన్స్‌ఫార్మర్ గద్దె పైకి ఎక్కిన గుర్తు తెలియని వ్యక్తి దాని పక్కనే నిద్రించాడు.అయితే మత్తులో ట్రాన్స్‌ఫార్మర్ తీగలు తాకడంతో కరెంట్ షాక్ తగిలి గాయాల పాలయ్యాడు. గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది కరెంట్ సప్లై నిలిపి వేయించి బాధితుడ్ని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ సమీపంలో చోటు చేసుకోగా ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా మద్యం మత్తులో ట్రాన్స్‌ఫార్మర్ పక్కన పడుకున్న మందుబాబు వీడియో నెట్టింట వైరల్ గా మారింది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఈ చలికాలం చచ్చేంత డేంజర్..!

**వెన్నులో వణుకు పుట్టిస్తున్న ఐఎండీ హెచ్చరికలు**




**మన వార్త** ఇంకా కంప్లీట్ గా వింటర్ లోకి ఎంటర్ అవ్వలేదు. కానీ, చలి పులిలా వెంటాడుతోంది. ఇప్పుడే ఇలా ఉంటే రానున్న రోజుల్లో పరిస్థితి ఏంటి?నిజమే.. ఈసారి దేశంలో చలికాలం మామూలుగా ఉండదు. లానినా కండీషన్స్ అలా ఉన్నాయి మరి. పైగా, వచ్చే చలికాలం చచ్చేంత డేంజర్ అంటోంది భారత వాతావరణ శాఖ. దీంతో అందరిలో చలిపోయి గిలి మొదలైంది.శీతాకాలం స్టార్ట్ అయ్యింది. ప్రారంభంలోనే ప్రజలను గజగజ వణికిస్తోంది చలి. ఇక రాబోయే రోజుల్లో చలి మరింత పెరుగుతుంది. ఈసారి చలి పులి పంజా మామూలుగా విసరదు. దెబ్బకంతా గజగజ వణికిపోవాల్సిందే అంటోంది భారత వాతావరణ శాఖ. లా నినా ఎఫెక్ట్ తో ఈ శీతాకాలంలో రికార్డ్ స్థాయిలో చలి తీవ్రత నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.మధ్య, వాయువ్య భారతం, దక్షిణాదిన కూడా చలి పంజా గట్టిగానే విసరనుంది. ఈ నెలాఖరుకి లా నినా ఎఫెక్ట్ తో చలి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.రానున్న రోజుల్లో మంచు కురిసే తీవ్రత,రానున్న రోజుల్లో మంచు కురిసే తీవ్రత, చలి.. సాయంత్రం నుంచే స్టార్ట్ అవుతుంది.ఉదయం, సాయంత్రం వేళల్లో విజిబులిటీ బాగా తగ్గిపోతోంది. 10 మీటర్ల దూరంలో ఏముందో కూడా కనిపించని పరిస్థితి. వాహన ప్రమాదాలు కూడా ఈసారి పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి వీలైనంత వరకు ప్రయాణాలకు దూరంగా ఉండటమే మంచిదని వాతావరణ శాఖ సూచిస్తోంది.ఇంతకీ ఏ లా నినా ఎఫెక్ట్ ఏంటి? చలికి, లా నినా ఎఫెక్ట్ కు లింక్ ఏంటి? ఫసిఫిక్ మహా సముద్రానికి, హిందూ మహా సముద్రానికి ఉన్న వాతావరణ సంబంధం ఏంటి? ఎందుకు టెంపరేచర్స్ అంతలా తగ్గిపోనున్నాయి? దేశ వ్యాప్తంగా చలి తీవ్రత ఎందుకని బాగా పెరుగుతోంది? ఐఎండీ ముందస్తుగా ఎందుకు ఇంతలా హెచ్చరిస్తోంది.

# కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో



**–సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఫారూక్ జానీ...**

**గజ్వేల్ నవంబర్ 16(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శనివారం రోజు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఫారక్ జానీ మాట్లాడుతూ కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే హక్కు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారెంటీలు అద్భుతంగా ఉన్నాయని వాటిని చూసి ఓర్వలేక పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ఇలాంటి మాటలు మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని వారు చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని రాబోవు రోజుల్లో వారు చేసిన అక్రమాలు వెలుగులోకి వచ్చి వారు జైలు శిక్ష అనుభవించడం ఖాయమన్నారు. ఇంకొకసారి మా ముఖ్యమంత్రి పై ఎలాంటి తప్పుడు కూతలు చేస్తే సహించేది లేదని యూత్ కాంగ్రెస్ తరపున హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థి,అనిల్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, సల్మాన్, సమీర్, నంద కుమార్,శ్రవణ్ రెడ్డి,సాయి కుమార్,మహబూబ్, మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మికం సన్మార్గాన్ని సూచిస్తుందన్న మాజీ మంత్రి చంద్రశేఖర్



**జహీరాబాద్, నవంబర్ 16 (మన వార్త):** ఆధ్యాత్మిక మార్గం మనిషి జీవితాన్ని సన్మార్గంలో నడిపిస్తోందని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ అన్నారు. నియోజకవర్గం లోని మొగుడం పల్లి మండలం గుడుపల్లి, ఔరంగనగర్ గ్రామంలో వైభవంగా జరుగుతున్న హజ్రత్ సిద్ధపీర్ జాతర ఉత్సవాల్లో నిర్వహించిన దర్గా ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ పూర్వులు ఆధ్యాత్మిక మార్గం ద్వారా సమాజానికి మానవ విలువలతో కూడుకున్న జీవన మార్గాలను సూచించారని, వారు చూపిన మార్గంలో మానవ విలువలతో నడుచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు మక్సుద్, హన్మంతరావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఉగ్గెల్లి రాములు, అశోక్, మాజీ సర్పంచ్ సామేల్, నాయకు జేజే జావిద్, ఖాజా మీయ, హర్షద్ అలీ, రంజోల్ నరేష్ గౌడ్, అఖీల్, ముర్జల్, గౌసోద్దిన్, మొయిజోద్దీన్, దర్గ కమిటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, హైదర్ పటేల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దర్గా ఉర్స్ ఉత్సవాల్లో సిద్దం ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్, నవంబర్ 16 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం లోని గుడుపల్లి, ఔరంగనగర్ లో జరుగుతున్న హజ్రత్ సిద్ద పీర్ జాతర ఉత్సవాల్లో స్థానిక పార్లమెంటు నియోజకవర్గం నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి పాల్గొని దర్గాను దర్శించుకుని ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొగడంపల్లీ మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ హర్షద్ పటేల్, నాయకులు గోవర్ధన్ రెడ్డి, బి గోపాల్, హర్షవర్ధన్ రెడ్డి, జమీలోద్దిన్, అక్బర్, కిరణ్ కుమార్ గౌడ్, గౌసోద్దిన్ పటేల్, జుబేర్ అడ్వకేట్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక కొరత లేకుండా చూడాలి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. నవంబర్ 16. (మన వార్త ప్రతినిధి ) :** ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం జిల్లా కలెక్టర్ , మైనింగ్ ఎడి, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు, ఇంటి నిర్మాణాలకు సంబంధించి ప్రస్తుతం ఇసుక కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత మీ పైన ఉందని రెవెన్యూ మున్సిపల్ మరియు మైనింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మైనింగ్ ఎడి సంజీవ్ కుమార్, మున్సిపల్ డిఇ బస్వరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ నాయకులు ముందస్తు అరెస్ట్...




**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 16 మన వార్త ప్రతినిధి అంతోని** : బాసర ఐఐటి లో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని స్వాతి కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని అలాగే విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని అడిగిన విద్యార్థి నాయకులపై దాడి చేసిన సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు స్థానిక బాసర ఐఐటి ముట్టడి.బాసర ఐఐటి వద్దకు వెళ్తున్నారు అనే సమాచారంతో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దినేష్ మరియు వివేక్, ధనుష్ కార్యకర్తల ను అదుపులోకి తీసుకున్న పేట్ బషీర్ బాగ్ పోలీసులు.విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అన్నారు.

# సుజాతనగర్ నుంచి సీతంపేట వెళ్లే రహదారు లో రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్లని నరికించండి



**–బిఆర్ఎస్ నాయకుడు లావుడియా( సంపు)**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 16 (మన వార్తా ప్రతినిధి )**

కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలం లావు ద్యా సత్యనారాయణ మాట్లాడుతూ సీతంపేట బంజర గ్రామ నుండి సుజాతనగర్ వెళ్లే మధ్యలో ఉన్న ఎదుళ్ళవాగు బ్రిడ్జి దాటి సుజాతనగర్ వెళ్లే దారి మూల మలుపు వద్ద పెద్ద పెద్ద చెట్లు పొదలు ఉండటం వల్ల రోజుకి రెండు మూడు యాక్సిడెంట్లు జరుగుతున్నాయి అదే కాకుండా ఎదురు నుండి వచ్చే వాహనాలు కనబడగా వెళ్లేవారు సడన్ బ్రేక్ లేసి చాలామంది దెబ్బలను తగిలించుకున్నారు కావున వెంటనే సుజాతనగర్ గ్రామపంచాయతీ వారు స్పందించి ఆ మూలమలుపు పక్కన ఉన్న చెట్లను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడవలసిందిగా పంచాయతీ అధికారుల ,కు మరియు మండల ప్రజా పరిషత్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను తొలగించని వేడలా వాహనదారులతో ప్రజలతో సుజాతనగర్ పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# మున్నూరు కాపులకు అండగా ఉంటాం....



**–తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 16 ( మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని సోములగూడెం గ్రామంలో నివసిస్తున్నటువంటి పెద్దినేటి అనసూర్య అనే మహిళ గత ఆదివారం నాడు తనకు ఉన్నటువంటి అర ఎకరం పొలంలో వరికోత మిషన్ తో వరి కోపిస్తూ మిషన్ వెనక నిలబడి ఉండగా ఆ యొక్క మిషన్ డ్రైవరు వెనక చూసుకోకుండా రివర్స్ రావడంతో ఆమె పైనుండి వరి కోత మిషను వెళ్లడంతో ప్రమాదవశాత్తు మరణించినది. మరణించినటువంటి ఆమె మున్నూరు కాపు కుల సంఘ సభ్యురాలు, వారిది చాలా పేద కుటుంబం వారు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు అన్న విషయం తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంక్షేమ సంఘం కార్యవర్గం దృష్టికి రావడంతో వ్యవస్థాపక అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, మరియు మున్నూరు కాపు నాయకులు చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, మద్దుల వీర మోహన్ రావు, బాలినేని సత్తిబాబు,బాలినేని నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అండగా నిలబడాలని వారి వంతుగా కొన్ని డబ్బులు సమకూర్చి మున్నూరు కాపు దాతల సహకారంతో 69 వేల రూపాయలను సమకూర్చి ఈ రోజు పెద్దినేటి అనసూర్య కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ పెద్దినేటి అనసూర్య ప్రమాదవశాత్తు మరణించడం చాలా బాధాకరమని ఆమె మరణం వారి కుటుంబానికి తీరని లోటని, గతంలో సంవత్సరంనర క్రితం పెద్దినేటి అనసూయ భర్త పెద్దినేటి లక్ష్మయ్యకు యాక్సిడెంట్ అయి కుడికాలు విరిగి తీవ్ర గాయాలు అయ్యి పాల్వంచలోని శ్రీ భాగ్య హాస్పిటల్ కి వైద్యం నిమిత్తం వెళ్ళగా అక్కడి డాక్టర్ కాలు బాగా డ్యామేజ్ అయినది మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తీసుకెళ్లమనగా అప్పుడు అక్కడ ఉన్నటువంటి వారు తమకు ఈ విషయం తెలుపగా తాము అప్పటి రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు గారి తోటి మాట్లాడి ఖమ్మంలోని సృజన్ హాస్పిటల్ కు అంబులెన్స్ మాట్లాడి పంపించి సుమారు 6 లక్షల రూపాయల వరకు అయినటువంటి వైద్య ఖర్చులను ఉచితంగా చేయించడం జరిగిందని అలాగే సంవత్సరం క్రితం పాల్వంచ మండలం కేపీ జగన్నాధపురం లో నివసిస్తున్నటువంటి శ్రావణపు పెద్దయ్య అనే వ్యక్తి మరణించగా వారిది పేద కుటుంబమని మున్నూరు కాపు కుల దాతల సహాయ, సహకారాలతో శ్రావణపు పెద్దయ్య కుటుంబానికి 46 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని పాల్వంచ పట్టణ మండల ప్రాంతాలలో నివసిస్తున్నటువంటి మున్నూరు కాపు కులంలో ఉన్నటువంటి పేదలను ఆదుకోవడంలో తమ తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, మద్దుల వీర మోహన్ రావు, బాలినేని సత్తిబాబు, బాలినేని నాగేశ్వరరావు, వీసంశెట్టి విశ్వేశ్వర రావు, మేడిశెట్టి సాంబశివరావు, గోవాడ రవి, గల్లా శోభన్ బాబు, ముళ్ళపాటి శ్రీకాంత్, జమ్ముల శివ, బాలినేని వీరయ్య, పూజల ప్రసాద్, మూలగుండ్ల ప్రేమ్ కుమార్, ఎలికే వెంకట్రావు,తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకు గురై మృతి చెందిన విద్యార్థి



**జహీరాబాద్, నవంబర్ 16 (మన వార్త):** తల్లి తండ్రుల తో పొలానికి వెళ్ళిన భాను ప్రసాద్ అనే విద్యార్థి పాము కాటుకు గురై మృతి చెందాడు. జహీరాబాద్ నియోజకవర్గం మాచునూర్ గ్రామానికి చెందిన ధనసిరి బాబు, మీనా దంపతుల కుమారుడు భాను ప్రసాద్ (12) 5 వ తరగతి చదువు తున్నాడు. పొలం దగ్గర ఆడుకుంటుండగా పాము కాటుకు గురి కావడంతో చికిత్స నిమిత్తం జహిరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్చారు. బాధిత విద్యార్థి చికిత్స పొందుతూ శనివారం మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన పటేల్ ఎంక్లేవ్ కాలనీవాసులు..



**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 16 మన వార్త ప్రతినిధి అంతోని** : మల్కాజ్గిరి జిల్లా నేరేడ్మెట్ మెట్ డివిజన్ యాప్రాల్ పటేల్ ఎంక్లేవ్ కాలనీ వాసులు సిసి రోడ్, డ్రైనేజ్ ఏర్పాటు పై మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకి జిహెచ్ఎంసి కమిషనర్ పంపించాలని సూచించారు.

# వ్యవసాయమార్కెట్ యార్డ్ వద్ద వ్యక్తిపై కుక్కదాడి





**–మున్సిపల్ అధికారుల నివారణ చర్యలు శూన్యం...**

**హుజూర్ నగర్ నవంబర్ 16 ( మనవార్త)**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల సమయంలో మార్కెట్ యార్డు వద్ద సీతారాంనగర్ కు చెందిన రిటైర్డ్ ఫైర్ కానిస్టేబుల్ గుండ్ల శాంతయ్యపై కుక్క దాడి చేసి గాయపరిచింది.మార్కెట్ యార్డ్ వైపు నుండి మిర్యాలగూడ రోడ్డుకు వస్తుండగా శాంతయ్యపై కుక్క ఒక్కసారిగా దాడిచేసి కరిచి గాయపర్చింది హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో కుక్కల బెడద రోజు రోజుకూ ఎక్కువవుతోంది. వీధులలో గుంపులు గుంపులుగా తిరుగుతూ బజార్ లో వచ్చే పోయే బైకులపై కుక్కలు దాడి చేస్తున్నాయి పెద్దలైతే ఏదో ఒక విధంగా తప్పించుకొని వాటిని గర్దించి వెళ్తున్నారు అదే మార్కెట్ యార్డ్ పక్కన ప్రైమరీ స్కూలు ఉంది రోజు వందల మంది పిల్లలు ఆ బాట నుంచి రావడం పోవటం జరుగుతూ ఉంటుంది ఏ రోజు ఏం జరుగుతుందో అని సీతారాం నగర్ కాలనీ ప్రజలు భయపడుతున్నారు ఇప్పటికైనా మున్సిపాలిటి అధికారులు తగిన చర్యలు తీసుకొని కుక్కల బాధ నుండి ప్రజలను కాపాడా లని ప్రజలు కోరుచున్నారు.

# మాకు ఈ ప్రిన్సిపల్ వద్దు- గురుకుల విద్యార్థులు రోడ్డెక్కి నిరసన





**జగిత్యాల ,నవంబర్ 16 (మనవార్త ప్రతినిధి సాకేత)**

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ లోని మహాత్మా జ్యోతిబాపులే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ను తొలగించాలని విద్యార్థులు రోడ్డు ఎక్కి వారి ఆవేదనను వ్యక్తం చేశారు.జగిత్యాల రూరల్ మండలం లోని ప్రిన్సిపల్ తమని వేధించే వారని తన అవసరాలకు వాడుకునేదని విద్యార్థిలు ఆవేదన వ్యక్తం చేస్తు వారంతా తమకు న్యాయం చేయాలని కోరుతూ ఇప్పటికే చాలా బాధలు భరించామని ఇంకా మావల్ల కాదని మొరపెట్టుకుంటూ ప్రిన్సిపల్ ని వెంటనే పంపించాలని నినాదాలు చేస్తూ నిరసనను తెలిపారు. ఈ ఆడపిల్లల పైన జరుగుతున్నటువంటి నిరంకుశ చర్యలు ప్రభుత్వం చూసి వెంటనే దీనికి పరిష్కారం చేయాలని వారికి న్యాయం చేయాలని కోరారు.

## మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు...



**శంకరపట్నం,నవంబర్ 16(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను శంకరపట్నం మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు. హుస్నాబాద్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శనివారం కలుసుకొని అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,నాయకులు రాజయ్య,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## నిష్పక్షపాతంగా కథనాలు రాసే పత్రికలు వర్ధిల్లుతాయి



**శంకరపట్నం:నవంబర్ 16(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
నిష్పక్ష పాతంగా కథనాలు రాసే పత్రికలు ఎల్లప్పుడూ వర్ధిల్లుతాయని మాజీ జెడ్పిటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలో శనివారం జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రపంచంలో జరుగుతున్న సంఘటనలు పత్రికల ద్వారానే వెలుగు చూస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేసే విధంగా కథనాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ గోపగోని బసవయ్య గౌడ్, నాయకులు దుర్గపు తిరుపతి, మహమ్మద్ షారుక్,రాజయ్య ప్రవీణ్,మండలంలోని పాత్రికేయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చల్మెడ పరామర్శ....



**వేములవాడ నవంబర్ 16 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బండ్ల కిషన్ తండ్రి బండ్ల గంగారాం ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, అలాగే భీమారం మండల మన్నెగూడెం కొండ కిషన్ గౌడ్ మరణించగా వారి కుటుంబ సభ్యులను, భీమారం మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన కార్యకర్త వన్నెల దశగౌడ్ కుమారుడు సంజీవ్ గుండెపోటుతో ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, అదే గ్రామానికి చెందిన జవ్వాజి జలంధర్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు సురేష్, అజిత్ రావు, ఆదిరెడ్డి, రవీందర్ రావు, శ్రావణ్, తదితరులు ఉన్నారు.

## కొండగట్టు ఆంజనేయస్వామి ను దర్శించుకున్న మంత్రి పొన్నం



**జగిత్యాల నవంబర్ 16 (మనవార్త ప్రతినిధి సాకేత)**
కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో పాటుగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అలాగే కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

## ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు అక్కెం నాగరాజు ముందస్తు అరెస్టు



**ఇల్లంతకుంట నవంబర్: 16 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
బాసర ట్రిపుల్ ఐటీ లో. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని స్వాతి కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని,అడిగిన విద్యార్థి నాయకులపై దాడి చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు స్థానిక బాసర ట్రిపుల్ ఐటీ ముట్టడికి వెళ్తున్నారు అనే ముందస్తు సమాచారంతో ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు అక్కెం నాగరాజు ని అదుపులోకి తీసుకున్న ఇల్లంతకుంట పోలీసులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన విద్యార్థి స్వాతికి వెంటనే న్యాయం చేయాలని న్యాయం కోసం అడిగిన విద్యార్థి నాయకులపై దాడి చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు మరియు విద్యార్థి సంఘాల నాయకుల అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని తెలిపారు.

## గంభీరావుపేట్ లో బీజేపీ సభ్యత్వ నమోదుపై బూత్ స్థాయి సమావేశం



**,గంభీరావుపేట నవంబర్ 16 మన వార్త ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలం ఎల్లమ్మ దేవాలయం వద్ద భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదుపై బూత్ స్థాయి సమావేశాన్ని మండల అధ్యక్షులు గంట అశోక్ ఆధ్వర్యంలో సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శీలం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 44 బూత్ లు ఉన్నాయని,ప్రతి బూత్ లో ఇద్దరు సభ్యులు ఒక్కొక్కరూ 100 క్రియాశీల సభ్యత్వాలు చేయాలని సూచించారు నవంబర్ 17వ తేదీతో సభ్యత్వ నమోదుకు గడువు ముగియనుందని ఆ లోపు ఎక్కువ సంఖ్యలో సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని పేర్కొన్నారు. తదుపరి బూత్ అధ్యక్షుల ఎంపిక ఈ నెల 25 లోపు పూర్తి చేయాలని తెలిపారుఈ సమావేశంలో నాయకులు జిల్లా అధికార ప్రతినిధి దేవస్థానం కృష్ణ మరియు ప్రసాద్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి ఎలేందర్ మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి కిసాన్ మోర్చా అధ్యక్షుడు కోడి రమేష్ మరియు బీజేవైఎం మండల అధ్యక్షుడు విగ్నేష్ ఓబిసి మోర్చా అధ్యక్షుడు మురళీమోహన్ సీనియర్ నాయకులు సర్వోత్తమ్ మరియు పత్తి స్వామి మాజీ వార్డ్ మెంబర్ రాజేందర్ రెడ్డి మరియు నర్సింలు మరియు గాండ్ల రాజన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వరిపంట కొనుగోలు ఐకెపి కేంద్రాలపై ఆసక్తి చూపని రైతులు



**హుజూర్ నగర్ నవంబర్ 16 (మనవార్త)**
రైతులు రేయింబవళ్లు కష్టపడి పండించిన పంట చేతికి వస్తోందని ఆనందించే లోపు నిధుల కొరత కారణంగా రైతుల వద్ద ప్రభుత్వం ధాన్యం కొంటె డబ్బులు ఎప్పుడు వస్తాయో స్పష్టత లేదని ఒకవేళ ధైర్యం చేసి ఎవరైనా ధాన్యం అమ్మడానికి పోతే ఐకేపీ కేంద్రాలలో ధాన్యం కొనడానికి సవా లక్ష నిబంధనలతో పాటు అధికారుల నిర్లక్ష్య ధోరణితో విసిగిపోడం వల్లనే రైతులు ఐకేపీ కేంద్రాలపై ఆసక్తి చూపడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తప్పనిసరి పరిస్థితి లోనే రైతులు మిల్లర్లకు ధాన్యం అమ్ముతున్నరు .80 % పైగా ధాన్యం రైస్‌మిల్లులకు రవాణా చేస్తుండగా మిగిలిన రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి నిల్వ చేసుకుంటున్నరు తక్షణమే రెండో పంటకు సిద్ధం కావాల్సి రావడం ప్రభుత్వం వద్ద క్వింటా ధాన్యానికి రూ.500 బోనస్ పథకంపై స్పష్టత లేకపోడం, మొదటి పంటకు రైతు బందు రాకపోవటం, రుణమాఫీ ప్రక్కన పెట్టడం వంటి అంశాల వల్ల ఆయకట్టు రైతులు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. ప్రకటనలకే పరిమితమైన వాగ్దానాలతో ప్రభుత్వ హామీలపై నమ్మకం కుదరక చిన్న, సన్నకారు రైతులు ఐకేపీ కేంద్రాలపై ఆసక్తి చూపకుండా తాము పండించిన ధాన్యాన్ని మిల్లర్లకు అమ్ముకుంటూ నష్టపోతున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 20వేల ఆర్థిక సహాయం అందజేత




**వేములవాడ నవంబర్ 16 ( మన వార్త ప్రతినిధి ప్రవీణ్ దెబ్బట్టి ప్రవీణ్ )**
ఈ రోజు వేములవాడ పట్టణంలో వారం రోజుల క్రితం శబరిమల పాదయాత్రకు వెళ్తుండగా వంగపల్లి హరీష్ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లో మృతి చెందాడు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ లయన్స్ క్లబ్ తరపున అధ్యక్షులు కటకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 20వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మారం కుమార్, డిస్టిక్ కో ఆర్డినేటర్ తీగల వెంకటేశ్వరరావు, కోశాధికారి వరాల వెంకట కృష్ణ, లయన్స్ క్లబ్ సభ్యులు కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, నిజాం నరేందర్ వంగపల్లి ప్రశాంత్ పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి



**-ఈనెల 20 వ తేదిన ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మంత్రి ఏర్పాట్ల పరిశీలన..**
**-ఆలయంలో చేయాల్సిన పనుల పై పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్...**
**వేములవాడ నవంబర్ 16 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ లో ఈ నెల 20 వ తేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉన్న నేపథ్యంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ లు వేములవాడ ఆలయంలో చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. సిఎం సందర్శించే చైర్మన్ గెస్ట్ హౌజ్ ,శంఖు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసే ప్రాంతాలను పరిశీలించారు. ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. సమావేశం జరిగే హాల్ లో విద్యుత్ ఇబ్బందులు అదేవిధంగా మైక్ సౌండ్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించే ఎన్టీఆర్ అతిథి గృహంలో మార్పులు చేయాల్సిన అంశాల పై పలు సూచనలు చేశారు. ఇప్పటికే ముఖ్యమంత్రి పర్యటన ఖరారైన నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలపై ప్రత్యేక బద్రత చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని ఈవో అధికారులకు ఆదేశించారు సమయం తక్కువ ఉన్నందున త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆలయంలో సూచనలు చేసే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ,ఎస్పీ అఖిల్ మహజన్ , ఆలయ ఈవో ఇతర అధికారులు ఉన్నారు.

## వేములవాడలో పెస్టిసైడ్ దుకాణ షాప్ యజమానులతో సీఐ వీరప్రసాద్ సమావేశం....



**వేములవాడ నవంబర్ 16 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ టౌన్ పరిధిలోని పెస్టిసైడ్స్ సంబంధించిన దుకాణాల యజమానులతో ఇవాళ పోలీస్ స్టేషన్లో మీటింగ్ నిర్వహించారు. వారితో అనధికారికంగా ఎవరికి కూడా ఎలాంటి దృవీకరణ కార్డులు లేకుండా ఎలాంటి పెస్టిసైడ్స్, హెర్బిసైడ్స్ మరియు ఎలాంటి హానికరమైనటువంటివైన అమ్మకూడదని వారికి తెలపడం జరిగింది. ఇలాగ ఎవరైనా చేస్తే వారిపైన చట్టపరమైన చర్య తీసుకోవడం జరుగుతుందని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి. వీరప్రసాద్ తెలిపారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థికసహాయం అందించిన సాయిని ప్రసాద్ నేత




**జన్నారం ,నవంబర్ 16 (మనవార్త ప్రతినిధి సాకేత)**
జన్నారం మండల కేంద్రంలోని పొన్కల్ పట్టణానికి చెందిన మేకల శ్రీవాణి వివాహానికి 5016 రూపాయలు ఎస్ సి టి చైర్మన్ రాష్ట్ర అధ్యక్షులు సాయి ప్రసాద్ నేత వారి %బాజు% సంస్థ సభ్యులు, స్థానిక పార్టీ నాయకులు వొళ్లల నర్సగౌడ్, మంతెన వెంకటేష్ చేతుల మీదుగా వదువుకు అందించి ఉదారతను చాటుకున్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాల్లో భాగస్వాములు అవడం ఆనందంగా ఉందని ప్రసాద్ నేత తెలిపారు. ఈకార్యక్రమంలో మున్నూరుకాపు పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మరియు శివశక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు మద్రిపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారణ స్వాములకు అన్న ప్రసాద సమర్పణ..



**-సరికొప్పుల నాగేశ్వరరావు జనసేన పార్టీ ఇంచార్జ్...**
**హుజూర్ నగర్ నవంబర్ 16 )మనవార్త)**
హుజూర్ నగర్ నియోజకవర్గం నేరేడుచెర్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఎంతో నిష్టతో నియమ నిబంధనలతో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలదరించిన స్వాములకు కార్తీక మాసం శనివారం సందర్భంగా హుజూర్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,సరికొప్పుల నాగేశ్వరావు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా కార్తీక మాస సమయంలో చతుర్మాస దీక్ష లో ఉంటారు కార్తీక మాసం అంటే భారతదేశం అంతా భక్తిశ్రద్ధలతో ప్రజలు పూజలలో పాల్గొంటారు, ఈ కార్తీకమాసంలోనే అయ్యప్ప స్వాములు మాల ధరించి అయ్యప్ప స్వామిని స్మరిస్తూ ఈ నలబై ఒక్క రోజుల దీక్ష చేపడతారు, అయ్యప్ప స్వామి దీక్ష ఎంతో పవిత్రమైనది కఠినమైనది అయ్యప్ప స్వామి మాల వేసుకున్న ప్రతి ఒక్కర్ని నమస్కరిస్తూ, ఈ దీక్ష చేపట్టిన వారు భక్తిశ్రద్ధలతో , ఎదుటి వారి పై గౌరవంతో మెలుగుతారని దీక్ష ఎంతో విశ్వసనీయమైందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంజి,కల్లూరు గ్రామంలోని అయ్యప్ప స్వాములు గుడుగుంట్ల బిక్షం, అ%శీ%నంతు నాగరాజు బుడిగే మట్టయ్య, మేకపోతుల గోపి, రమేష్, వీరాస్వామి మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# 7,664 గృహాల్లో కులగణన సర్వే...



**శంకరపట్నం:నవంబర్ 16(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
శంకరపట్నం మండలంలో శుక్రవారం నాటికి 7664 గృహాల్లో కులగణన సర్వే చేసినట్లు ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో కులగణన సర్వేను శనివారం తహాసిల్దార్ బత్తుల భాస్కర్ పరిశీలించారు.ఇంటి యజమానితో పాటు ఎన్యుమరేటర్ ను అడిగి సర్వే వివరాలను తెలుసుకున్నారు.సిఏ కేటగిరీలో ఎన్యుమరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న మొలంగూర్ గ్రామానికి చెందిన సయ్యద్ జహేదా కు మొత్తం 150 గృహాలు ఉండగా శనివారం నాటికి 110 గృహాలు పూర్తి చేసింది. ఈ సందర్భంగా జహేదా ను ఎమ్మార్వో అభినందించారు.మండలంలో మొత్తం 14,822 గృహాలు ఉండగా ఇప్పటివరకు 50% సర్వే పూర్తయినట్లు ఎంపీడీవో తెలిపారు.కులగనణ సర్వే సాఫీగా సాగుతుందని ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.

## రేవంత్ సర్కార్ అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలి



**– మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్..**
**నవంబర్ 16 మనవార్త ప్రతినిధి**
2000 మంది గిరిజనలతో రాస్తారోకో చేపడతామని డిమాండ్ కొడంగల్ చౌరస్తాలో కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామపంచాయతీ పరిధిలో ఫార్మా కోసం జరుగుతున్న భూసేకరణలో రైతులది దాడి కాదని అది రైతు తిరుగుబాటు అని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. రేవంత్ రెడ్డి అల్లుడి స్వప్రయోజనాల కోసం అక్రమంగా గిరిజనుల భూములు లాక్కొని రేవంత్ సర్కార్ గిరిజనులపై కక్షపూరితంగా కేసులు పెట్టి వారిని చిత్రహింసలు పెడుతున్నారని మండిపడ్డారు. అల్లుడి స్వప్రయోజనాల కోసం అమాయకపు గిరిజనుల భూములను లాక్కొని అల్లుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.భూములు ఇవన్నీ రైతులపై వైశాచికంగా దాడులు చేపట్టడంతో పాటు అక్రమ కేసులు పెట్టి చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఫైరయ్యారు. అక్రమ కేసులు పెట్టిన రైతులను వెంటనే విడుదల చేసి వారిపై పెట్టిన కేసులు కొట్టేయాలని డిమాండ్ చేశారు. లేనియెడలకల్వకుర్తినియోజకవర్గం నుండి దాదాపుగా 2000 మంది గిరిజనులతో కొడంగల్ చౌరస్తాలో రాస్తారోకో చేపడతామని డిమాండ్ చేశారు.భూములు కోల్పోతున్న గిరిజనులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కొడంగల్ గిరిజన ప్రజలు నిన్ను నమ్మి గద్దెనెక్కిస్తే ఇవాళ వాళ్లపై కక్షపూరితంగా భూములు లాక్కొని జైళ్ళపాలు చేస్తున్నారా అని మండిపడ్డారు. నిన్ను గద్దెనెక్కించిన ప్రజలే త్వరలో గద్దె దించే పరిస్థితి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, లోకేష్ నాయక్, ఛత్రు నాయక్, కస్న నాయక్, మాజీ ఉపసర్పంచ్లు శారద పాండు, రమణ, మాజీ వార్డు సభ్యులు శ్రీను ,సోమల, భీమన్, అంజి నాయక్, జగన్, నాయకులు బిచ్య నాయక్ రాములు నాయక్ పాండు నాయక్ కోట్య నాయక్ రమేష్ నాయక్ రవి నాయక్ గణేష్ నాయక్ భీమ్లా ధర్మ రాజశేఖర్ రాజు శ్రీను శ్రీకాంత్ తిరుపతి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి కృషి పట్టుదల వల్లే ఇది సాధ్యం



**–వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ అజీజ్..**
**నవంబర్ 16 మన వార్తా ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ కడ్తాల్ మండలంలోని కడ్తాల్అమన్ గల్ మండలం లోని ముద్విన్ మాడుగుల మండలం లోని ఇర్విన్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, వాటిని త్వరలోనే అద్దె భవనాలలో ఏర్పాటు చేయనుంద కల్వకుర్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో నాలుగు పిఎసిఎస్ ల మంజూరు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషి వల్లనే సాధ్యమైందని, ఈ సహకార సంఘాల ఏర్పాటు రైతన్నలకు ఎంతో మేలు చేస్తుందని వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ సంతోషం వ్యక్తం చేశారు.పిఎసిఎస్ లను మంజూరు చేయించిన స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర క్యాబ్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాము.

## గ్రామ గ్రామాన సిపిఐ వందేళ్ళ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి



**–కొత్తగూడెం ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి.కూణంనేని సాంబశివరావు..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 16 ( మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం/లక్ష్మీదేవిపల్లి : లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల, మైలారం ఏజెన్సీ గ్రామాల నుంచి 50 కుటుంబాలవారు శనివారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సిపిఐలో చేరారు, వీరికి ఎర్ర కండువాకప్పిన అనంతరం పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గట్టుమల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని మారుమూల ఏజెన్సీ పల్లెలు సిపిఐ పక్షమేనని, అనాదిగా ఏజెన్సీ గిరిజన ప్రజలకు, గిరిజనేతర పేదలకు సిపిఐ అండగా నిలిచి వారి దైనందిన జీవితంలో భాగస్వామ్యమైందని అన్నారు.ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆదుకున్నామని, ప్రజల్లో మమేకమై సేవలందించిన ఫలితంగానే ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని, ఎన్నికల సమయంలో వచ్చి వెళ్లే రాజకీయపార్టీల నాయకులను ఇక ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ పునరుద్ధరణ, చేర్పింపు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోందని, నియోజకవర్గ పరిధిలో సకాలంలో పూర్తి చేసి జిల్లా కేంద్రానికి అందించాలని, సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రతి గ్రామంలో, బస్తీల్లో వసంతోత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు.గ్రామాల అభివృద్ధికి కట్టుబడి నిర్విరామంగా శ్రమిస్తున్నానను, అనతికాలంలోనే సమస్యలు లేని గ్రామాలు ఆవిష్కృతమవుతాయని స్పష్టం చేశారు. కల్తీ అర్జున్, మేడ్ హనుమంతు, గులాం అజ్జు, గంగారావు సురేష్, బాండ కృష్ణ, బాడిశ రవి తదితరుల నేతృత్వంలో 50 కుటుంబాల వారు సిపిఐలో చేరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, దారా శ్రీనివాస్, కుంజా రాంబాబు, జోగా రాంబాబు,కారం జనార్ధన్, దేవరగట్ల రాంబాబు, దేరంగుల సత్యం, చక్రపాణి, శ్రీరాంరెడ్డి, కంటెం రాజశేఖర్, కోడి లింగయ్య, వంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం



**–రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు..**
**గజ్వేల్ నవంబర్ 16(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి పక్కన ఒక వ్యవసాయ క్షేత్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం, రాష్ట్ర నూతన కార్యవర్గం సభ్యుల నియామకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ పద్మశాలి సంఘం పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజకుమార్ ను గజమాలతో సత్కరించి అభిందనలు తెలిపారు ఈ సందర్భంగా ఇంజనీరింగ్ సెక్రెటరీ ఐఏఎస్ నరహరి, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజకుమార్ కార్యవర్గ సభ్యులు స్వర్గం రాజేశం, విశ్వప్రసాద్ శంకరయ్య, నరేంద్ర, దుర్గా ప్రసాద్,మాట్లాడుతూ పద్మశాలి సంఘం ఐక్యతతోనే మన హక్కులు సాధించుకోవడం జరుగుతుందని, మార్కండేయ స్వామి అనుగ్రహంతో పద్మశాలి సమాజం అందరూ బాగుండాలని కోరుకుంటూ ఇంత చక్కని కార్యక్రమం నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలి సమాజం ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే విధంగా సాయ శక్తుల కృషి చేయాలని ఎక్కడైతే స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలి సంఘం తరపున పోటీ చేసే వారికి రాష్ట్ర పద్మశాలి సంఘం సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి లో ఉన్న పద్మశాలి సంఘం ప్రముఖులు, పద్మశాలి సంఘం నాయకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మాలల మహాపాదయాత్ర విజయవంతం చేయండి



**–దళితుల ఐక్యత కోసమే పాదయాత్ర..**
**–దళితరత్న బ్యాగరి వెంకటస్వామి స్టేట్ కో ఆర్డినేటర్..**
**మహబూబ్ నగర్ . నవంబర్ 16. (మన వార్త ప్రతినిధి ) .**
జాతీయ మాలమహానాడు మహబూబ్ నగర్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ మాలమహానాడు స్టేట్ కో- ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం, పెరిగిన దళితుల జనాభా దామాషా ప్రకారం 15% నుండి 25% శాతానికి రిజర్వేషన్ శాతాన్ని పెంచుకునేందుకు, ముఖ్యంగా రాజ్యాధికారం సాధించుకునేందుకు... జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో అక్టోబర్ 25 నుండి మొదలైన మాలల మహాపాదయాత్ర నిన్నటితో 500 కి మీ పూర్తయింది. ప్రతి గ్రామంలో మాలలు మాల మహిళామణులు పెద్ద ఎత్తున మంగళ హారతులతో డోలు సన్నాయిలతో ఘనంగా స్వాగతం పలుకుతూ యాత్ర దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆశీర్వదిస్తూ ముందుకు సాగనంపుతున్నారు.కావున మాలల మహాపాదయాత్రకు ప్రతీ ఒక్కరు కూడా మద్దతుగా నిలిచి, దళితుల ఐక్యత కోసం ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ యాత్ర అక్టోబర్ 25న భద్రాచలంలో ప్రారంభమై 16 జిల్లాల మీదుగా 36 నియోజకవర్గాల్లో కొనసాగుతూ డిసెంబర్ 1న హైదరాబాదులో నిర్వహించే మాలల మహా సంగ్రామ సభ తో పూర్తవుతుంది. కాబట్టి డిసెంబర్ 1న నిర్వహించే మాలల మహా సంగ్రామ సభకు లక్షలాదిగా మాలలు మాల ఉపకులాలు తరలి వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.ఈ సమావేశంలో:- జిల్లా అధ్యక్షుడు గండీటి చిన్న. జిల్లా ఉపాధ్యక్షు బ్యాగరి దాసు. జిల్లా కోశాధికారి వాల్తాటి ఆంజనేయులు. జిల్లా కార్యదర్శులు- బ్యాగరి సత్తయ్య, గాజ వెంకట్రాములు, రామచంద్రయ్య. జిల్లా ప్రచార కార్యదర్శి టంకర శ్రీనివాస్. జిల్లా సంయుక్త కార్యదర్శి యాదగిరి, రెంట్ల శేఖర్. జిల్లా నాయకులు గోనెల ఆనంద్. మహేందర్. తిరుపతయ్య. శ్రీనివాస్. గాజ రమేష్. పత్తి శ్రీనివాసులు. శివ. రవి. అంజి. సూర్య. హరీష్. కిరణ్. కృష్ణ. రవి. మురళి తదితరులు పాల్గొన్నారు

## ఆకట్టుకున్న విద్యార్థుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన



**ఇల్లంతకుంట నవంబర్: 16 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్ లో ప్రపంచ సైన్స్ డే పురస్కరించుకుని విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సహంగా పాల్గొని వారి నైపుణ్యాలను కనబరిచారు.ఇట్టి కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మహేష్ చంద్ర,ఆదర్శ పాఠశాల రహీంఖాన్ పేట ఉపాధ్యాయులు గుడెల్లి అంజన్న న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వమే పరిశోధనలకు పునాది అని రోజువారి జీవితం ప్రతి ఒక్కరికి సైన్స్ తో ముడిపడి ఉందన్నారు శాస్త్రీయ పరిశోధనలో సృజనాత్మకత కలిగి,నూతన ఆవిష్కరణలు బాల శాస్త్రవేత్తలు నుంచే ప్రారంభమవుతాయన్నారు. కాగా పాఠ్యాంశాల్లోని విషయాలే కాకుండా నూతన అంశాలతో కొత్తదనం ఉండేలా ప్రయోగాలను ప్రదర్శించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి సైన్స్ పట్ల ఆసక్తి కల్పించాలన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను తొలిగించి మానవ సంక్షేమానికి విజ్ఞానశాస్త్రం ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. విద్యార్థుల సృజనాత్మకను, మేధా సంపత్తి వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతాయని విద్యార్థులలో సాంకేతిక నైపుణ్య ఆలోచనలను పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిన్సీ,నరేష్ రెడ్డి, బాలకృష్ణ,ఘనీ,బిజూ, మహేందర్,ఎబిన్,రాజేందర్ ,ఆర్గిల్.లతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## 17,18 తేదీల్లో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్




**–పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు...**
**మహబూబ్ నగర్. నవంబర్ 16. (మన వార్త ప్రతినిధి ):**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రేపు ఎల్లుండి అనగా 17, 18 తేదీల్లో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్షలకు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్ తెలిపారు.జిల్లాలో 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షకు 19,465 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణకు సంబంధించి, జిల్లా పోలీసు శాఖ పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు చేసింది. అభ్యర్థులు హాల్ టికెట్లు మరియు అవసరమైన గుర్తింపు పత్రాలను వెంట తీసుకురావాలి. పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకోవడం, పరీక్షా నియమాలను పాటించడం ద్వారా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి.పరీక్ష కేంద్రాల వద్ద 163 అమలు.పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి లేదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

## సమగ్ర సర్వే గడువులోగా పూర్తి చేయాలి



**–సీఈవో విద్యాలత..**
**హసన్ పర్తి నవంబర్16(మనవార్తప్రతినిధికొడెపాకశ్రీకాంత్):** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా పరిషత్ సీఈఓ విద్యాలత ఆదేశించారు.శనివారం హసన్ పర్తి మండలంలో నాగారం,పెంబర్తి గ్రామాలలో ఇంటింటా సర్వేను పరిశీలించి సర్వే అధికారులకు తగు సూచనలు అందజేశారు.ప్రతి ఎన్యూమరేటర్ ప్రభుత్వ ఆదేశాల మేరకు తప్పనిసరిగా ఇంటికి వెళ్లి వివరాలు సేకరించి,సభ్యుని సంతకం తీసుకోవాలని తెలిపారు.ఎన్యూమరేటర్లు చిత్తశుద్ధితో సమగ్ర ఇంటింటి సర్వే లక్ష్యాన్ని నెరవేర్చాలని, గడువులోగా తమకు ఇచ్చిన కుటుంబాల వివరాలను నమోదు చేసి అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో కర్ణాకర్ రెడ్డి, ఇజిఎస్ ఏపీవో విజయలక్ష్మి,పెంబర్తి పంచాయ కార్యదర్శి హేమలత, ఎన్యూమరేటర్ చాతల్ల సదానందం,నాగారం గ్రామ కార్యదర్శులు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ పత్రిక దినోత్సవం శుభాకాంక్షలు.సి ఎల్. యాదగిరి..




**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 16 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : 1956 భారత తొలి ప్రెస్ కమిషన్ సిపార్స్ మేరకు1966 నవంబర్ 16 వ తేదిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ను ఏర్పాటు చేయడం జరిగింది.అప్పటి నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 16 వ తేదిన జాతీయ పత్రిక దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది.నిజాన్నినిర్భయంగా,నిస్వార్ధంగా, తమ గళంతో,తమ కలంతో ప్రపంచానికి వినిపిస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు జాగృతం చేస్తూ, చైతన్య పరుస్తు పత్రిక స్వేచ్ఛ, ప్రజాస్వామ్యానికి బలమైన అడుగులు వేస్తు, సత్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చి, దేశ నిర్మాణంలో ముఖ్య మైన పాత్ర పోసిస్తున్న, పాత్రికేయ మిత్రులకు, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి, గద్దర్ అభిమానుల సంఘం,జజ్జనక కళా మండ లి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాల పక్షాన జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు సి.యల్. యాదగిరి.

## మంత్రి పొన్నంను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**హసన్ పర్తి నవంబర్ 16(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**:రాష్ట్ర బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు హసన్ పర్తి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు.ఈ నెల 19న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొనడానికి మంత్రి హన్మకొండకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగల్లపల్లి తిరుపతి, మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి,ఆత్మకూర్ డైరెక్టర్ లు దయాకర్, వెంకటస్వామి,66వ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్,కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, ఎల్ఐసి వెంకన్న, బస్కురి శ్రీనివాస్,రమేష్,తాళ్ల మధు,సంతోష్,జన్ను రమేష్, గొర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిందితుల అరెస్టు రిమాండ్...



**వీణవంక, నవంబర్ 16, (మన వార్త ప్రతినిధి):** వీణవంక మండలము రెడ్డిపల్లి గ్రామ శివారులో ఇద్దరి గంజాయి నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని, అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు . శనివారం వీణవంక పోలీస్ స్టేషన్ లో ఎస్సై తోట తిరుపతి ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీఐ రవి మాట్లాడుతూ వీణవంక మండలం ఘన్ముక్కుల గ్రామానికి చెందిన బొంగొని పవన్ సాయి, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బుర్ర శ్రీనాథ్ లు స్నేహితులు, వీరు మద్యం తో పాటు జల్సాలకు అలవాటు పడి, జల్సాలు చేయడానికి డబ్బులు దొరకక పోవడముతో సులువైన మార్గమైన గంజాయిని విక్రయించి, ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశ్యముతో మహారాష్ట్రలోని బళార్ష నుండి ఒక కిలో 130 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్లుగా చేసి శనివారం పవన్ సాయి, శ్రీనాథ్ లు మండలములో నీ కొర్కల్ గ్రామములో విక్రయించేందుకు రెడ్డి పల్లి నుండి వెళ్తుండగా సమాచారం అందుకొన్న పోలీస్ సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. వీరిని విచారించి, అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఆయన వివరించారు. గంజాయి ద్వారా యువకుల జీవితాలు సర్వనాశనం అవుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం దీని పై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని నిర్మూలనకు కృషి చేస్తుందని తెలిపారు. వీళ్ళ ద్వారా గంజాయి వాడిన వారికి కుటుంబాలతో కౌన్సిల్ నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు నాణ్యతతో శరవేగంగా పూర్తి చేయండి



**సెప్టెంబర్ 16 మనవార్త ప్రతినిధి** కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కల్వకుర్తి మున్సిపాలిటీలోని ఇంద్రానగర్ కాలనీ నేరటి చిన్న పద్మ20వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైనా సీసీ రోడ్ పనులను శనివారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. పనులు నాణ్యతగా త్వరగా పూర్తిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్మల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ చిన్న, నాయకులు చిత్తరి శ్రీను, సంతు యాదవ్, కరణ్, సైదులు యాదవ్, శివ, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం



**వేములవాడ నవంబర్ 16 ( మన వార్త ప్రతినిధి చెప్పేటి ప్రవీణ్ )**
వేములవాడ: కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు ఉపాధ్యాయులుగా మారడం పాఠాలు చెప్పడం తమకు ఎంతో ఆనందంగా ఉంది అని విద్యార్థులు తెలియజేశారు అలాగే బాలల దినోత్సవంలో భాగంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందర్నీ అలరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా, కరస్పాండెంట్ నరాల దేవేందర్, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## దాన్యం ఎక్కడ విక్రయించినా, రైతులకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలి



**హుజూర్ నగర్ నవంబర్ 16 (మనవార్త)**
సాకులు చూపి ఇవ్వకుండా తప్పించుకుంటే రైతులను ప్రభుత్వం మోసం చేయడమే పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విదంగా రైతులు దాన్యం ఎక్కడ అమ్ముకున్నా క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన ఈ రోజు గరిడేపల్లి మండల కేంద్రం లో మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో రైతు కుటుంబాల ఓట్ల కోసం ఏదైతే హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చారో, అధికారం లోకి వచ్చిన తర్వాత రైతులకు న్యాయం చేయవలసినది పోయి ఏవో కుంటి సాకులు చెప్పి తప్పించుకొని రైతులను మోసం చేయడం తగదని ఆయన అన్నారు.గత సంవత్సరం క్వింటా 2800 రూపాయలు అమ్మిన దాన్యం నేడు కనీసం మద్దత్తు ధర కూడా రావటం లేదని, వడ్లు అమ్ముకోవటానికి పోయిన రైతులను మిల్లర్లు బిచ్చగాళ్ళ కంటే హీనంగా చూస్తూ, గేట్ వద్దనే అపి తమకు నచ్చిన ధరకు ఇస్తేనే లోపలకు అనుమతి ఇస్తున్నారని, అధికారులు వారికి టైమ్ వున్నపుడు వచ్చి మేము కూడా వున్నామని హడావుడి చేయటం తప్ప, రైతులకు కనీసం మద్దత్తు ధర కూడా ఇప్పించిన దఖాలాలు లేవని ఆయన అన్నారు.వడ్ల ధరలు గత వానాకాలం క్వింటా 2800 రూపాయలకు కొనుగోలు చేస్తే, ఈ వానాకాలం రోజు, రోజుకు తగ్గుతూ , 2200 నుండి 2300 రూపాయలు కనీస మద్దత్తు ధర లేకుండా మిల్లర్లు కొంటుంటే,వడ్ల నుండి వచ్చే బియ్యం రేట్లు మాత్రం ఏ మాత్రం తగ్గక పోగా రోజు, రోజు కు పెరుగుతున్నాయని, ఇదెలా జరుగుతుందని,ఇదంతా ప్రభుత్వ పెద్దలకు తెలియదా అని ఆయన ప్రశ్నించారు.వ్యాపారస్తులు, మిల్లర్లు, మధ్య దళారీలు కలిసి రైతులను ఈ విదంగా దోపిడీ చేస్తుంటే, ప్రభుత్వం వారిపై ఏ మాత్రం చర్యలు తీసుకోవటం లేదని, చర్యలు తీసుకోక పోగా తాను ఇస్తానన్న 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వకుండా రైతులను అన్యాయం చేయటం ప్రభుత్వానికి తగదని, సాకులు చెప్పకుండా రైతులు పండించిన దాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## చైతన్య పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన కార్యక్రమం నిర్వహణ



**-కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు..**
**-చైతన్య పాఠశాల కరెస్పాండంట్ మేరెడ్డి యల్లారెడ్డి..**
**హుజూర్ నగర్ నవంబర్ 16 (మనవార్త)**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రం లోని చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా శనివారం స్వయం పరిపాలన కార్యక్రమం నిర్వహించబడినది ఇట్టి కార్యక్రమలో విద్యార్థిని విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని కలెక్టర్, డిఈవో, ఎంఈవో తదితర వేశాధారణలతో అలరించారు. ఈ సందర్భంగా చైతన్య పాఠశాల కరెస్పాండంట్ మేరెడ్డి యల్లారెడ్డి విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలిపారు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏది ఉండదని చిన్ననాటి నుండి లక్ష్యాలను ఎంపిక చేసుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సారెడ్డి ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు శరత్, ఆనంద్ హసేన్ మియా, మనోహర్,శ్రావణి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు .

## ముఖ్యమంత్రి ఆగమాగం అయితే ప్రజలు మిమ్మల్ని ఆగమగం చేస్తారు




**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 16 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** :తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం.పాఠశాల విద్యాశాఖ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు కోసం..రెగ్యులరైజేషన్ సాధనకై ఇందిరాపార్క్ వద్ద చేస్తున్న మహాధర్నా కార్యక్రమానికి హాజరైన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్.ఈటల రాజేందర్ మాట్లాడుతూ.వీరంతా ఫీజీలు, పి హెచ్ డి లు చేసినవారు, ఉన్నత చదువులు చదివినవారు.రోస్టర్ విధానం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనుగుణంగా.రాత పరీక్ష ద్వారా ఎంపికైన వారు. 18 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. 20వేల మంది ఉన్నారు. అదృష్టం కొద్దీ ముఖ్యమంత్రి అయ్యారు.మళ్లీ ఐదేండ్లకు ఓట్ల కోసం రావాలని మర్చిపోవద్దు.పదవులు శాశ్వతం కాదు మిడిసిపడవద్దు.అధికారం రాగానే ఓట్లు వేసిన వారందరినీ మర్చిపోవద్దు.ఆగమాగం అయితే ప్రజలు మిమ్మల్ని ఆగమగం చేస్తారు. ప్రజాక్షేత్రంలో ఏం జరుగుతుందో గమనించండి. రాష్ట్రంలో ఎక్కడికి పోయినా ఒక రకమైన భయం ఆవరించి ఉంది. నేను ఎంపీగా గెలిచిన తర్వాత ఐదు నెలలుగా ఎన్నడూ కంటిమీద కునుకు లేదు.సమస్యల వలయంలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ఈరోజు చెన్నాపురం వెళ్లాను అది పేదోళ్ల అడ్డా..భాజప్త కొనుక్కొని ఇల్లు కట్టుకొని ఉంటున్నారు. బి.ఆర్.ఎస్, ఎల్.ఆర్.ఎస్ కట్టారు. మీరు చెప్తున్న అందమైన ప్రపంచానికి మేము వ్యతిరేకం కాదు.కానీ పేదల ఇల్లు కూలగొట్టడాన్ని తీవ్రంగా వెతికిస్తున్నాం. నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే పేదల ఇళ్ళ జోలికి రావాలి.ఇల్లు కూల్చి కడుపు కొట్టవద్దు.హైడ్రా, మూసి ప్రక్షాళన, చెరువుల ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదు. ప్రభుత్వం మోకాలికి బోడగుండుకి ముడిపెడుతుంది. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని ముఖ్యమంత్రి ని కోరుతున్నాను. ప్రజా వ్యతిరేకతకు కెసిఆర్ కి పదేళ్లు పడితే.మీకు పది నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చింది. మరింత పెంచుకోకండి. మీరు ఇచ్చిన హామీలు అమలు చేయండి.

## హుజూర్ నగర్ లో ఘనంగా అయ్యప్ప స్వామి నగర సంకీర్తన..



**హుజూర్ నగర్ నవంబర్ 16 (మనవార్త)**
హుజూర్ నగర్ పట్టణంలో అయ్యప్ప స్వామి నగర సంకీర్తన వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా రాత్రి సమయంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం నుండి స్థానిక శివాలయం వరకు పండ్ల హుస్సేన్ స్వామి ఆధ్వర్యంలో హుజూర్ నగర్ గురు స్వాములు సురేందర్ గురు స్వామి,వెంకట్ నారాయణ గురు స్వామి,భూతం గిరి గురు స్వామి నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వామి వారిని ఊరేగింపుగా మాలధారులు భక్తి, భజనలతో,నగర సంకీర్తన గావించారు.. స్వామివారికి మహిళలు నీళ్లు ఆరబోసి, మంగళహారతులు పట్టారు.పట్టణంలోని ప్రధాన వీధుల్లో సుమారు మూడు గంటల పాటు నగర సంకీర్తన కొనసాగింది.భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అయ్యప్ప భజనలు చేశారు.కార్యక్రమంలో గురు స్వాములు,బత్తిని శీను గురుస్వామి,ఇంటిమల్ల రవి గురు స్వామి,మంజునాథ శీను గురుస్వామి,ఆవుల రామకృష్ణ గురుస్వామి,అయితగాని కృష్ణ గురుస్వామి,పిట్టల గురవయ్య గురుస్వామి,కర్నే శీను గురుస్వామి,సంపంగి నరసింహారావు స్వామి,ఆవుల హరికృష్ణ స్వామి,సుధాకర్ స్వామి,ఆకుల గిరి స్వామి బెల్లంకొండ అమర్ స్వామి,బెల్లంకొండ రమేష్ స్వామి,బత్తిని సత్యనారాయణ,పేరబోయిన అశోక్ స్వామి,పట్టణ అయ్యప్ప మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పేదల ఇల్లు కూలగొట్టే ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నాడు

**మేడ్చల్ జిల్లా మన వార్త ప్రతినిధి అంతోని :** జవహర్ నగర్ చెన్నాపురం చౌరస్తా నుండి బీఆర్ఎస్ నగర్ వరకు 100 ఫీట్స్ రోడ్డు విస్తరణలో భూములు నష్టపోయిన బాధితులను పరామర్శించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.బాలాజీ నగర్, జవహర్ నగర్ లో 60 ఏళ్ల క్రితం ఇక్కడ భూములు మాజీ సైనికులకు ఇస్తే వారు ప్రభుత్వ అనుమతులతో లేఅవుట్లు చేస్తే రెక్కల కష్టం మీద బతికే పేదవాళ్లు కొనుక్కున్నారు. జవహర్ నగరంతా ప్రభుత్వ పరమైన భూమి అని అక్రమంగా గుడిసెలు, రేకుల షెడ్లు వేసుకున్నారని అనడం తప్పు. ఇవి ఆనాడు ఎక్స్ సర్వీస్ మెన్ కి ఇచ్చిన భూములు తప్ప ప్రభుత్వ పరమైన భూములు కావు.ఈ మధ్యకాలంలో కొంతమంది పేదలు ఈ ప్రభుత్వంతో ఎందుకు పెట్టుకోవాలి, దుర్మార్గులు ఎప్పుడు వచ్చి కూల్చివేస్తారో, ఎక్కడ ఇబ్బంది పెడతారో.ఎన్నో ఏళ్ల క్రితం కొనుక్కున్న భూమిని మళ్లీ అమ్ముకోవడానికి ఇబ్బంది అవుతుందని ఎల్ఆర్ఎస్ కింద డబ్బులు కట్టిన వారు కూడా ఉన్నారు. జీవో నెంబర్ 58, 59 లో అనేకమంది డబ్బులు కట్టి రెగ్యులరైజ్ చేసుకున్నారు.ఇవాళ వాళ్లకు సపోర్ట్ చేయాల్సిన ప్రభుత్వం మేము కూల్చి వేస్తాం దిక్కున్న చోట చెప్పుకో అనిఅహంకారపూరితంగా మాట్లాడుతున్న అధికారులు.ప్రజల శ్రమ మీద బతుకుతున్నారని మర్చిపోతున్నారు.ఇప్పటికే హైడ్రా, మూసినది ప్రక్షాళన పేరిట పేదల ఇల్లు కులగొట్టారు. రేవంత్ రెడ్డి పేదల ఇల్లు కూలగొట్టే ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నాడు. సర్కారు చేసిన పిచ్చి పనులు చాలు. మీరు అనుకున్న అందమైన నగరానికి, అందమైన రోడ్లకు మేము వ్యతిరేకం కాదు కానీ పేదల బతుకులు నాశనం చేసి రంగుల ప్రపంచాన్ని ఆవిష్కరిస్తా అంటే చూస్తూ ఊరుకోము. నాయకులు చెప్పారు కదా అని అధికారులు పిచ్చిపిచ్చి వేషాలు వేస్తే ఊరుకోము.

## రాష్ట్రస్థాయి కథల పోటీలలో విద్యార్థినికి ప్రథమ బహుమతి




**గంభీరావుపేట నవంబరు 16 (మన వార్త ప్రతినిధి)** తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కథల పోటీలలో గంభీరావుపేట బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సిహెచ్.ప్రణీత కు ప్రథమ స్థానంలో బహుమతి లభించింది. ఈ విద్యార్థిని హైదరాబాద్ లో మాజీ ఐఏఎస్ అధికారి, పూర్వ ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి మరియు పరిషత్ చైర్మన్ చెన్నయ్య పద్మభూషణ్ అవార్డు గ్రహీత కే వరప్రసాద్ రెడ్డి మెమొంటో, సర్టిఫికెట్ ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బుస లక్ష్మణ్, మరియు ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, అశోక్, వేణు, సంతోష్, కృష్ణ హరి శివకుమార్,వేణుగోపాల్, రాజశేఖర్,బ్రహ్మచారి, జబీనా మంజుల, జ్యోతి. లు పాల్గొన్నారు.

## బాదిక కుటుంబాలకు అండగా ఉంటాం

**– కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**



**శాయంపేట (నవంబర్ 16) మన వార్త :** బాధిత కుటుంబాలకు అండగా నిలిచి, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం ముఖ్య నాయకులతో కలిసి మండలంలోని గోవిందాపూర్ లో శుక్రవారం మృతి చెందిన న్యాతని సదానందం భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే ఇటీవల మృతి చెందిన పత్తిపాక గ్రామానికి చెందిన బాబు ఐలమ్మ, మండల కేంద్రానికి చెందిన దైనంపల్లి రవి కుటుంబాలను పరామర్శించారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సహకారంతో ఎల్లవేళలా మృతుల కుటుంబాలకు అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యుడు చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి బుజ్జన్న, జిల్లా నాయకులు దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి, అబ్బు ప్రకాష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మారపల్లి కట్టయ్య, వరదరాజు, బాసని మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధం



**శాయంపేట (నవంబర్ 16) మన వార్త :** శాయంపేట ప్రెస్ క్లబ్ లో అక్రమాలు జరిగాయని, భూ సమస్యలు పరిష్కరిస్తానని, దసరా పండుగ సందర్భంగా అధికారులను ఒత్తిడి చేసినట్లుగా వచ్చిన ఆరోపణలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సయ్య తీవ్రంగా ఖండించారు. ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీధర్ (ఆంధ్రప్రభ) చేసిన ఆరోపణలను నిరూపించాలని అన్నారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తామని 22 మంది సభ్యుల అభిప్రాయం మేరకు ప్రెస్ క్లబ్ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. తదనంతరం ఓ విలేఖరి ప్రెస్ క్లబ్ కుర్చీలను తీసుకెళ్లడం, మరొక విలేఖరి ప్రెస్ క్లబ్ పేరుతో డబ్బులను వసూలు చేయడం ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చిన ఎందుకు పట్టించుకోలేదని అన్నారు. ఈ విషయాల మీద ప్రశ్నిస్తే కొంతమంది విలేకరులు నాపైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నా యొక్క ఎదుగుదలను ఓర్వలేక కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న విషయాలను జిల్లా స్థాయి నాయకులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. జర్నలిజానికి మచ్చ తెచ్చే విధంగా కొంతమంది విలేకరి మిత్రులు జర్నలిజాన్ని అబాసు పాలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. అధ్యక్షుడి హోదాలో ఉన్న నేను ఏమైనా తప్పులు చేస్తే 22 మంది సభ్యులను సమావేశ పరిచి తప్పులను నిరూపణ చేసి వాటి ఆధారంగా అధ్యక్షున్ని తొలగించాలే తప్ప ఏక వాక్య తీర్మానంతో కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం సబబు కాదని అన్నారు. మండల ప్రజలు, అధికారులు గమనిస్తున్నారని అన్నారు. వారు చేసిన ఆరోపణలను నిరూపించాలని లేనియెడల బహిరంగ క్షమాపణ చెప్పాలని సవాల్ విసిరారు. లేదంటే వారి పైన పరువు నష్టం దావా వేయడం జరుగుతుందని తెలిపారు. చిల్లర మాటలు మానుకోవాలని జర్నలిజం వృత్తిని అగౌరవపరచడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న విషయాలను చర్చించడానికి జిల్లాస్థాయి నాయకులు త్వరలో రావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వారి సమక్షంలోనే ఎవరు తప్పు చేశారనేది తేలిపోతుందని అన్నారు. ఈ సమావేశంలో గన్ను సంతోష్ కుమార్, చల్ల రాజిరెడ్డి, నాగభూషణం, గిరాబోయిన రాజు, కోడిమాల రాజేందర్, బంక ప్రవీణ్, బుచ్చిబాబు, జక్కుల కృష్ణ, మల్లికార్జున్, ఉప్పు నర్సయ్య, బలిజే వేణు, తుడుం రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**శాయంపేట( నవంబర్ 16) మన వార్త :** మండల కేంద్రానికి చెందిన దైనంపెల్లి రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం కాంగ్రెస్ నేతలు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపెల్లి రవీందర్(బుజ్జన్న), కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాసని మార్కండేయలు మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ చల్లా చక్రపాణి, పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు చిందం రవి, మారపెల్లి వరదరాజు, మాజీ సర్పంచులు దుబాసి క్రిష్ణమూర్తి, అబ్బు ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు..



**శాయంపేట (నవంబర్ 16) మన వార్త** : కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శాయంపేట మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాలు చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో శుక్రవారం రోజు కార్తీక పౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి ఉసిరిక దీపదానం చేసినారు. ఈ సందర్భంగా అర్చకులు కార్తీక పురాణం కథ చదివి కార్తీక మాస విశిష్టతను తెలియ చేసినారు. మహిళలు దేవాలయం ఆవరణలో కార్తిక దీపాలు వెలిగించినారు. రాత్రి జ్వాలాతోరణం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి దంపతులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్ కాలేజీలో ఘనంగా 41వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**హసన్ పర్తి నవంబర్ 16(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** కిట్స్ వరంగల్ క్యాంపస్ లో స్వయం ప్రతిపత్త 2020-2024 సంవత్సర బ్యాచ్ విద్యార్థుల 41వ వార్షిక గ్రాడ్యుయేషన్ డే ని ఘనంగా నిర్వహించారని మాజీ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ గవర్నింగ్ బాడీ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు తెలిపారు. అకడమిక్ అండ్ కో కరికులర్ ఆక్టివిటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 28 మంది విద్యార్థిని విద్యార్థుల కి బంగారు పతకాలు, అకడమిక్ మెరిట్ అవార్డులు, డిగ్రీలు బి.టెక్., ఎం.టెక్, ఎంబిఎ గ్రాండ్ అంట్స్ అందజేశామని ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లా రెడ్డి, కోశాధికారి పి.నారాయణరెడ్డి, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి పాల్గొని గ్రాడ్యుయేషన్ డే వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇండియా బ్రాండ్ ఈ క్విటీ ఫౌండేషన్ ప్రకారం ఐటీ రంగానికి సంబంధించి భారత జీడీపీ 7.5గా ఉందని, టెక్నాలజీ రంగంలో అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని వివరించారు. డేటా సైన్స్, ఏ1, మెషిన్ లెర్నింగ్, లాట్, శక్తి వనరులు, డిజిటల్ ప్రాంతాలు, ఆటోమేషన్ పరిశ్రమలు, భవిష్యత్తును ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోనీ, రాబోయే సవాళ్లను స్వీకరించడం ద్వారా ఎంతో ఆకట్టుకున్నాయని, ఫలవంతమైన జీవితాన్ని గడపడానికి విజయం వైపు సానుకూల తులనాత్మక, ప్రగతిశీల మనస్సును ఎంచుకోవాలని, మీ అందరి భవిష్యత్తు విజయం, ఆవిష్కరణలు, కనికరంలేని జ్ఞానంతో నిండి ఉండాలని కోరారు. విశ్వవిద్యాలయ, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పురోగతి చాలా అవసరమని, మనల్ని ముందుకు నడిపించే పునాదిని అంటే అకడమిక్ ఎక్సలెన్స్‌ను మనం మరచిపోకూడదని, నేర్చుకోవడం, మేధో వృద్ధి పై మీ నిబద్ధత మీ భవిష్యత్తు ప్రయత్నాలకు పునాది అని తెలిపారు. విద్యావేత్తలకు ప్రాధాన్యత ఇవ్వలని, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, సమస్య పరిష్కారాన్ని కలిగి ఉన్న విద్యకు సమగ్ర విధానాన్ని కూడా పెంపొందించుకోని, దాదాపు పదిహేను మంది అధ్యాపకులు కాకతీయ విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ మార్గదర్శకత్వం కలిగి ఉన్నారని, కొంత మంది అధ్యాపకులు పీహెచ్డీ కోసం నమోదు చేసుకున్నారని, కాకతీయ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ విభాగంలో ప్రోగ్రామ్. వారు ఐఎఫ్, ఐఎఫ్, ఎస్సిఐ, ఈఐ, స్కోప్స్ జర్నల్స్‌లో పరిశోధనా పత్రాలను ప్రచురిస్తున్నారని, ఆ విధంగా, రెండు సంస్థలు వ్యక్తిగత స్థాయిలో, సంస్థాగత స్థాయిలో పరస్పరం ప్రయోజనం పొందుతాయని అన్నారు. యువ గ్రాడ్యుయేట్‌ల విచారణ మీ భవిష్యత్ ప్రయత్నాలకు నైపుణ్యాలను పెంపొందించడానికి దారి తీస్తుందని తెలిపారు.

## హైదరాబాద్ నాగోల్ హెూటళ్లలో అధికారులు తనిఖీలు...



**తెలంగాణస్టేట్ఇంచార్జ్ భాస్కర్ చారి,నవంబర్16 మనవార్త.** హైదరాబాద్ నగరంలో దాదాపుగా ప్రతి ఒక్కరిది ఉరుకులు పరుగుల జీవితమే. దీంతో చాలా మందికి ఇంట్లో వండుకు తినే తిరికా, సమయం ఉండడం లేదు. ఆ క్రమంలో హెూటళ్లు, రెస్టారెంట్లకు జనం భారీగా క్యూ కడుతున్నారు. ఇక వారాంతంలో అంటే శనివారం, ఆదివారం అయితే నగరంలోని దాదాపు అన్ని రెస్టారెంట్లు కస్టమర్లతో కిటకిటలాడి పోతుంటాయి. దీంతో వారిని దృష్టిలో ఉంచుకుని హెూటళ్లు, రెస్టారెంట్లలో భారీగా ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారు. ఒక్కొక్కసారి ఆయా పదార్థాలు మిగిలిపోతున్నాయి. వాటిని నిల్వ ఉంచి మరునాడు కస్టమర్లకు హెూటల్, రెస్టారెంట్ల సిబ్బంది వినియోగిస్తున్నారు. వాటిని తిన్న వినియోగదారులు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఆ క్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో అధికారులు ముమ్మర తనిఖులు నిర్వహిస్తున్నారు. అందులోభాగంగా బుధవారం నాగోల్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు పలు హెూటళ్లలో తనిఖీలు చేపట్టారు. స్థానిక సామ్రాట్ బార్ అండ్ రెస్టారెంట్, దసరా రెస్టారెంట్,నవరసా రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించట్లేదని వారు గుర్తించారు. అలాగే నాన్ వెజ్ వంటకాల్లో సింథటిక్ ఫుడ్ కలర్స్ వినియోగిస్తున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు గమనించారు. అదే విధంగా కాలం చెల్లిన బ్రెడ్, మిల్క్ ప్యాకెట్లు, మసాలాలు, బ్లాక్ సాల్ట్, పసుపు, సాస్‌లనులి సైతం ఆహార పదార్థాల తయారీలో వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. మరోవైపు వంట గది అపరిశుభ్రంగా ఉండడమే కాకుండా బొద్దింకలు సైతం తిరుగుతున్నట్లు ఉన్నతాధికారుల తనిఖీల్లో తేలింది. అదే విధంగా దసరా రెస్టారెంట్‌లో అయితే కుళ్ళిపోయిన మటన్ వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఆయా ఆహార పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అలాగే హెూటల్,రెస్టారెంట్ యజమానులకు నోటీసులు సైతం ఫుడ్ సేఫ్టీ అధికారులు జారీ చేశారు.

## బారు అరవింద్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఘన సన్మానం



**-ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం వేడుకలు..**

**గజ్వేల్ నవంబర్ 16(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో శనివారం జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు బారు అరవింద్, గజ్వేల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులను శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి ఒక పెన్ను బహుమతిగా ఇచ్చి జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధి జర్నలిస్టులు అని జర్నలిస్టుల సేవలు మరువలేనివి అని నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం శ్రమిస్తున్న జర్నలిస్టులకు చిరు సన్మానం చేయడం సంతోషంగా ఉందని అన్నారు.

## జర్నలిస్టుల సేవలు మరువలేనివి నంగునూరి సత్యనారాయణ



**గజ్వేల్ నవంబర్ 16(మన వార్త ప్రతినిధి జీ మురళి)** జర్నలిస్టుల సేవలు మరువలేని అని నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ అన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో శనివారం జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా అభయహస్తం మిత్ర బృందం ఆధ్వర్యంలో నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ చేతుల మీదుగా జర్నలిస్టులకు శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి అనంతరం నంగునూరు సత్యనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల సేవలు మరువలేనివని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్టులను చిరు సన్మానం చేసి వారికి అభినందనలు తెలియజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ, నాయకులు నంగునూరి విజయ్, దొంతుల సత్యనారాయణ, కొమరవెల్లి సంపత్, గంగిశెట్టి వెంకటేశం, కైలాస ప్రశాంత్, అభయహస్తం మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.